ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం I 15 I జూన్ I 2025 పేజీలు 5

## జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి 2




## సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్ 4



## పారదర్శకంగా బదిలీలు

జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర 5






# ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణేది?

-- ప్రభుత్వ నిబంధనలు తుంగలో..?

-- కాసులే వారి ధ్యేయం

### ఫీజుల పెంపుపై పర్యవేక్షణ శూన్యం

- -- అధిక ఫీజుల పెంపు పై పర్యవేక్షణ శూన్యం..?
- -- ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచిన వైనం..?
- -- మావద్ద బట్టలు,బుక్స్ మెటీరియల్స్ కొనాల్సిందే
- -- లేదా ఫలానా షాప్ లో స్కూల్ వస్తువులు లభిస్తాయి

రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. పట్టించుకునే నాధులే లేక ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యపు నీలి నీడలు, ఫీజుల నియంత్రణ ఎక్కడ..? ఇష్టం వచ్చిన ఫీజుల పెంపు, కొన్ని పాఠశాల యాజమాన్యాలు ప్రస్తుతం అడ్మిషన్ ఫీజులు కూడా వసూలు చేస్తున్నారు. అదేవిధంగా ఫీజులో రాయితీ అంటూ ముందుగా మొత్తం ఫీజు చెల్లిస్తే టెన్ పర్సెంట్ డిస్కౌంట్, లేదా మూడు దఫాలుగా ముక్కు పిండి వసూలు చేయడమే..? లేదా పిల్లలకు సెమిష్టాలు రాయనీయకుండా హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం? అంతేగాక ప్రారంభ దశలోని ఉదాహరణగా మూడో తరగతి స్టూడెంట్ కు 3500 రూపాయల పై పుస్తకాలు కొనాల్సిందే, జనరల్ మెటీరియల్ వాళ్లకు కనుసర్లలో ఉన్న షాప్ లో మాత్రమే లభిస్తాయి. మరి ఎక్కడ దొరకవు, పిల్లల డ్రెస్ విషయం కాస్త ఫలానా బట్టల దుకాణంలో మాత్రమే దొరుకుతాయి మరి ఎక్కడ దొరకవు..? ఈ కారణం ఎందుకు? దీనిపైన చర్యలు తీసుకోరా ఈ ప్రైవేట్ యాజమాన్యాలకు సంబంధించిన మెటీరియల్ వారికి అనుసరణలో ఉన్న షాపులలో మాత్రమే లభిస్తాయి. దీనిపైన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదా? చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రుల ఆగ్రహం? ఫీజుల పెంపుపై మరి ముక్కు పిండి వసూలు చేస్తున్న వైనం, బస్సుల రేట్ల పెంపు అంతేగాక బస్సు సీట్ కెపాసిటీ కి సరిపోయే పిల్లలకంటే ఎక్కువ మందిని తీసుకెళ్తున్నారు. దీనిపై గత రెండు రోజుల క్రితం రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ వారు ప్రైవేట్ యాజమాన్యాలతో నియమ నిబంధనలను చెప్పడం జరిగింది. అయినా పట్టించుకోని వైనం. ఇకనైనా స్పందించి విద్యావ్యవస్థ కాస్త ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. అని మేధావి వర్గం భావిస్తుంది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం పోలీస్ కమిషనర్ వెల్లడి

బాల్కొండ ఆర్ సి జూన్ 14 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా తేదీ 11.06.2025 నాడు రాత్రి అందాజ 09.30 గంటలకు మోర్తాడ్ గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ మసీద్ ఏరియా నుండి తన కార్ లో వెళుతునడగా మార్గం మధ్యలో మసీద్ దగ్గర రోడ్డు పై బైక్ నిలిపి ఉన్న మహమ్మద్ షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను బైక్ తీయమని అడుగాగ వారిద్దరూ సురేష్ ని భూతు మాటలు తిట్టి అతని పై బైక్ ఎత్తివేసి, రాడ్ తో తలపై కొట్టి నారు అని అదే సమయంలో అక్కడ ఉన్న ఇంకొందర్ వ్యక్తు వారిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ని కొట్టినారు అని అని రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఇచ్చిన పిర్యాదు మేరకు మోర్తాడ్ ఎస్ఐ బి.విక్రమ్ కేసు నమోధ్ చేసి విచారణ జరిపి రొయ్యల సురేష్ పై బైక్ ఎత్తివేసి రాడ్ తో కొట్టిన షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను మరియు వీరిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ను కొట్టిన మహమ్మద్ అస్లం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బస్, మహమ్మద్ ఫయస్ లను అరెస్ట్ చేసి జైల్ కి పంపివడం జరిగింది. కావున నిజామాబాదు పోలీస్ కమీషనరెట్ పరిధిలో ఎవ్వరయిన భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించిన వారిపై పూర్తి స్థాయి " నిఘా వ్యవస్థ" ఉంటుందని ప్రతీ ఒక్కరు తమ నడవడికను మార్చు కోవాలని, లేని యెడల వారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ హెచ్చరించడం జరిగింది. పోలీస్ శాఖాపరంగా శాంతియుత వాతావారణం కొరకై నిర్విరామంగా కృషి జరుగుతుందని, ప్రజల సహాకారం అత్యంత ప్రధానమైనదని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారం ఎవ్వరికైనా తెలిసిన మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని లేదా ఈ దిగువ తెలియజేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. డయల్ 100 స్పెషల్ బ్రాంచ్ నంబర్:: 87126-59777 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ :08462-226090 లకు సమాచారం ఇవ్వగలరు.




## గంజాయి, డ్రగ్స్ జోలికి వెళ్లవద్దు ఎస్సై మహేష్

బాల్కొండ ఆర్ సి జూన్ 14 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ పోలీసు వారి ఆధ్వర్యంలో భీంగల్ పట్టణం నందు బస్ స్టాండ్ దగ్గర గంజాయి, డ్రగ్స్ సేవించడం, కల్తీకల్లు, త్రాగటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. గంజాయీ వాడకం వల్ల వచ్చే కొన్ని దుష్ప్రభావాలు మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోలిపోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర కార్యకలాపాల్లో జారిపోవడం, వంటి వాటి గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపినరు. ఇట్టి కార్యక్రమం నందు డాక్టర్ అజయ్ పవర్ భీంగల్ ఎస్.ఐ జి. మహేష్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఎవరైనా కల్తీ కళ్ళు అమ్మిన, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును




## నాగేంద్రుని ఆలయానికి నిధులు మంజూరు

ఏర్గట్ల: జూన్ 14: (ప్రజాజ్యోతి) : మండలంలోని నాగేంద్రనగర్ గ్రామంలోని నాగేంద్రుని ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి డ్రైనేజి పనుల నిర్మించుట కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుండి 15 లక్షలు మంజూరు చేయించినందుకు శనివారం మోర్తాడ్ ప్రజా నిలయంలో నాగేంద్రనగర్, గుమ్మిర్యాల్ గ్రామ కమిటీ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి

**అందరి సహకారంతోనే నిజామాబాద్ ను ముందంజలో నిలుపగలిగాం**

**వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 14 : నిజామాబాద్ లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రెటరీగా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కలెక్టర్ గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్రజొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్ధవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తిస్తూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్నఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం అధ్యక్షుడు సుమన్, పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సాయం

ఏర్గట్ల : జూన్ 14: (ప్రజాజ్యోతి) మండలంలోని నాగేంద్రనగర్ గ్రామానికి చెందిన గాండ్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. వారి కుటుంబానికి 10,000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మేర లింబాద్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు విషయము తెలుసుకుని ఆయనను పరామర్శించారు. గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన సోమ గంగారెడ్డి ఇటీవల గుండె పోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ లోక్ అదలత్ లో రూ.1.40 కోట్ల యాక్సిడెంట్ పాలసీ కేస్ పరిష్కారం

–జాతీయ లోక్ అదలత్ చరిత్రలో ఇంత పెద్ద క్లెమ్ చేయడం ఇదే మొదటిసారి కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.కామారెడ్డి జాతీయ లోక్ అదాలత్‌లో కీలక పరిష్కారం సాధన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ), కామారెడ్డి2025 జూన్ 14న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ) ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. దాదాపు ₹1.40 కోట్ల విలువైన ఒక మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసు సామరస్యపూరితంగా పరిష్కరించబడింది. ఈ విజయవంతమైన పరిష్కారం కామారెడ్డి జిల్లాలో లోక్ అదాలత్ వ్యవస్థను న్యాయ ప్రాప్తిలో ప్రభావవంతమైన మాధ్యమంగా నిలబెట్టింది.కేసు నేపథ్యం ఈ కేసులో మరణించిన ప్రభుత్వ ఉద్యోగి తల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తడ్వాయి గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించిన ఘటనకు సంబంధించింది. మృతుని కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ సహా పలువురు ప్రతివాదులపై కోర్టులో క్లెయిమ్ దాఖలు చేసింది.వారు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎం ఏ సి టి) మరియు జిల్లా కోర్టును న్యాయవాదులు టి. దేవరాజ్ గౌడ్, నంద రమేశ్, మరియు జె.పి. శ్రవణ్ గౌడ్ ద్వారా ఆశ్రయించి, ₹2 కోట్ల పరిహారం కోరారు.మధ్యవర్తిత్వం మరియు పరిష్కారంకామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సౌజన్యంతో చేపట్టిన చర్చలు, సమన్వయ కృషి ఫలితంగా, రెండు పక్షాలు ఒక సామరస్యపూరిత ఒప్పందానికి వచ్చాయి. ఇందులో ప్రతివాదులు ₹1.40 కోట్లను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించడంతో, ఈ కేసు జాతీయ లోక్ అదాలత్ ద్వారా విజయవంతంగా పరిష్కరించబడింది.మాన్యతలు మరియు అభినందనలుఈ విజయవంతమైన పరిష్కారంలో భాగంగా, ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఈ కేసులో పాత్ర వహించిన న్యాయవాదులను మరియు సహకరించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను హృదయపూర్వకంగా అభినందించారు.ఫలితం మరియు ప్రభావంఈ పరిష్కారం ద్వారా బాధిత కుటుంబానికి సకాలంలో న్యాయం లభించడమే కాక, ప్రజలకు సత్వర, సరళమైన న్యాయనివారణ అందించడంలో లోక్ అదాలత్ వ్యవస్థ ఎంత ప్రభావవంతంగా ఉందో స్పష్టమైంది.కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజలందరినీ తమ వివాదాలను జాతీయ లోక్ అదాలత్ వేదికగా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తుంది.

## ఇంట్లో దొంగతనం

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 14 బిబిపేట్ మండలంలోని యాడవరం గ్రామంలో పిడుగుచిత్ర w/o. దేవరాజ్ వారి ఇంటికి గల తాళం పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. వివరాల్లోకి వెళితే పిడుగుచిత్ర శుక్రవారం దాదాపు సాయంత్రం 4గంటలకు తమ బంధువులు పెద్దగుట్ట (బాన్సు వాడ) దేవాలయం దగ్గర పండగ చేసుకుంటామని చెప్పగా తమ ఇంటికి తాళం వేసి వెళ్లాము. తెల్లవారుజామున తన బావ కొడుకు అయినా పిడుగు రాజు దాదాపు 6 గంటలకు తాళం వేసిన ఇంటి వైపు చూడగా ఎవరో దుండగులు తాళం పగలగొట్టినట్టు గమనించి తనకు ఫోన్ చేశాడు. నేను అక్కడ నుంచి వెంటనే బయలుదేరి వచ్చి చూసేసరికి లోపల బీరువా తాళం పగలగొట్టి ఉంది. అందులో ఉన్న 2 తులాల పుస్తెలతాడు 2.5 తులాల కమ్మలు 3 గ్రాముల మాటీలు 0.5 తులం ఉంగరం 30 తులాల వెండి పట్టీలు మరియు 20 వేల రూపాయలు పోయాయి. వీటి మొత్తం విలువ దాదాపు 6,00,000 వరకు ఉంటుంది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి S.I. ప్రభాకర్ ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని దొంగలను పట్టుకుంటామని చెప్పారు.

# కలెక్టర్‌కు ఘనవీడ్కోలు



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 14 : జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, IDOC సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన,గౌరవ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వీడ్కోలు పలికారు. నూతన జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వాగత సుమాంజలి తెలిపారు. టీఎన్జీవోస్ పక్షాన హాజరై, సమావేశాన్ని ఉద్దేశించి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు 2023 ఫిబ్రవరి న బదిలీపై వచ్చి అధికార, ఉద్యోగులతో మమేకమై, అధికార యంత్రాంగాన్ని సమన్వపరుచుకొని, జిల్లా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అతి చేరువయ్య విధంగా,పాలను కొనసాగించి, పలు రాష్ట్ర, జాతీయ అవార్డులు, జిల్లాకు వరించుటకు కృషి చేసిన జిల్లా పాలనాధికారి శ్రీ రాజీవ్ గాంధీ హనుమంతు గారికి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. వారు జిల్లాలో ఉన్నటువంటి 21/2 సం. కాలంలో అధికారుల, ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జిల్లా ప్రజలకు అత్యున్నత సేవలందించినందుకు గాను ఎంప్లాయిస్ JAC పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి,మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వీడ్కోలు పలికి... నూతనంగా జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ వినయ్ కృష్ణారెడ్డి IAS గారిని, ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన సాదరంగా ఆహ్వానిస్తున్నామని, జిల్లా యంత్రాంగానికి అధికార ,ఉద్యోగ బృందం సంపూర్ణ మద్దతుతో విధి నిర్వహణలో విధులు నిర్వహించి, జిల్లా ఖ్యాతిని పెంపొందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారుఅనంతరం టీఎన్జీవోస్ పక్షాన శ్రీ రాజీవ్ గాంధీ హనుమంతు గారిని శాలువాతో ఘనంగా సన్మానించి, బొకే అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ గారుయTNGO జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, ఇట్టి సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి గారు, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ గారు, ఉపాధ్యక్షులు మాణిక్యం, ప్రకాష్, మంజుల సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పద్మ, ఇందిర, కోశాధికారి దినేష్ బాబు, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి ,ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశికాంత్ రెడ్డి, విశాల్ భీమ్గల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, SRSP యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ లక్ష్మి, మంగమ్మ, శ్రీవేణి, పారిజాతం, గీతారెడ్డి, సునీల్,స్వామి, సలహాదారులు వనమాల సుధాకర్ గారు అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై గౌరవ జిల్లా కలెక్టర్ గారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 14 : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆయన నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయాన్ని, సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో అప్పీల్, రివిజన్ వ్యవస్థలు ఉన్నందున పొరపాట్లకు ఆస్కారం లేకుండా దరఖాస్తుల పరిష్కారంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని హితవు పలికారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను పొందుపరుస్తూ తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు. 'రైతు నేస్తం' కార్యక్రమానికి రైతు వేదికలను ముస్తాబు చేయాలి కాగా, ప్రభుత్వం ఈ నెల 16న నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిచ్పల్లి మండలం నడిపల్లి, మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతి రైతు వేదికలోనూ నీటి వసతి, టాయిలెట్స్, సరిపడా ఫర్నీచర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు వేదికలు పరిశుభ్రంగా ఉండాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా వేదిక ఆవరణాలలో అందమైన పూల మొక్కలు, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నటించాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమానికి ఆదర్శ రైతులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి జరుపనున్నందున ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## బిబిపేట్ పెద్ద చెరువులో పడి యువకుడి దుర్మరణం

బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 14 బీబీపేట మండల కేంద్రంలో పెద్ద చెరువు లో గల ఒక కుంటలో గుర్రం లక్ష్మణ్ (40) శవమై తేలాడు. వివరాల్లోకి వెళ్ళగా లక్ష్మణ్ శుక్రవారం ఉదయం 11 గంటలకు చేపలు పట్టడానికి వెళుతున్నాను చెప్పి వెళ్ళాడు.రాత్రి 10 గంటల వరకు రాకపోయేసరికి రాత్రి నుండి కుటుంబ సభ్యులు వెతుక సాగారు. ఉదయం బీబీపేట చెరువు లో గల ఒక కుంట దగ్గర చెప్పులు సైకిల్ ఉన్న దని సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు అక్కడి కుంటలో వలవేసి చూడగా వలకు చిక్కిన లక్ష్మణ్ శవాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న బీబీపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరి పంచనామా చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. మృతుడికి భార్య మంజుల, కూతురు శిరీష కుమారుడు నిఖిల్ ఉన్నారు.








## 300 మందికి అన్నదానం

మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 14.మాచారెడ్డి మండలంలో రెడ్ క్రాస్ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో సుమారు 300 మంది ప్రజలకు భోజనా అన్నదాన కార్యక్రమం చేసి రక్త దానం యొక్క ప్రాముఖ్యతను జిల్లా ఈసీ మెంబర్ చింతల బుచ్చిరెడ్డి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాజమౌళి గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నౌసిలాల్, గణేష్ నాయక్, బన్సీ లాల్, రామచంద్రం, మిద్దె నవీన్ గౌడ్, తోకల మల్లేష్, శ్రీనివాస్, మల్లేశం, నరేష్, గ్రామ ప్రముఖులు పాల్గొనడం జరిగింది.



## రక్తదానం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 14. శనివారం ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ బాన్సువాడ నందు రక్త దానం చేయడం జరిగింది. పేద గర్భిణులకు ఆదుకోవాలని సంకల్పంతో మీరిచ్చే రక్తం మరొకరికి జీవితం ఒకరికి దానం మరొకరికి ప్రాణం. కాబట్టి యువత ముందుకు వచ్చి రక్తదానం చెయ్యడం జరిగింది. ఈ రక్త దాన దినోత్సవం జరపడానికి ముఖ్య అతిథులు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ హాస్పెటల్ సూపర్డెంట్ విజయ లక్ష్మి, ఆర్ ఎం ఓ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ రఘు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా రక్తదానం చేసిన వారు ఎండి గౌస్ ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేశారు. రాథోడ్ సునీల్, మహేష్, సూర్యకాంత్, రవీందర్, శేఖర్, గణేష్, మస్తాన్, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో జిల్లా లో నేడు లోక్ అదాలత్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం నేడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ డాక్టర్. సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారం అయి అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుంది. చీటింగ్ కేసులు, సైబర్ కేసులు, బ్యాంకు ప్రీ లిటిగేషన్ కేసులు ,చెక్ బౌన్స్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా భార్య భర్తల కేసులు కూడా పరిష్కారం చేయబడుతుంది. వారితో మాట్లాడి కలపడానికి ప్రయత్నించడం రాజి చేయడం వాళ్ళ వాటికి సంబంధించిన మిగతా కేసులు కూడా పరిష్కారం అయినట్టే అన్నారు. 498 ఐపీసీ కేసులలో కూడా మొదట పోలీస్ వాళ్ళు కేసు ఫైల్ చేయకుండా జాతీయ కోర్టు చెప్పిన విధంగా మొదట వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారని భావిస్తున్నాను అన్నారు. డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ ట్.నాగరాణి కూడా కేసుల పరిష్కారానికి ఇరు పార్టీలకి కౌన్సిలింగ్ చేసి పరిష్కరిస్తున్నారని అన్నారు. డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ ట్.నాగరాణి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారం చేసి జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జిల్లా పోలీస్ లకి సూచనలు కూడా ఇచ్చామన్నారు. బార్ ప్రెసిడెంట్ నంద రమేష్ మాట్లాడుతూ మా న్యాయవాదులంద రు పూర్తి సహకారం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గారు, సీనియర్ సివిల్ జడ్జి సుమలత , జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి దీక్ష, జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి, బార్ ప్రెసిడెంట్ నంద రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజా గోపాల్ గౌడ్ , ఏ పి పి దామోదర్ రెడ్డి , సూర్య ప్రకాష్, సీఐలు చంద్ర శేఖర్ రెడ్డి, సంపత్, న్యాయవాదులు శంకర్ రెడ్డి, దేవరాజ్ గౌడ్, శ్రీధర్, శ్యామ్ గోపాల్ రావు ,న్యాయ శాఖా సిబ్బంది భుజంగ్ రావు , శ్రీధర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.






# దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్టు

ఎల్లారెడ్డి జూన్– 14(ప్రజా జ్యోతి) దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11వ తేదీన ఎల్లారెడ్డిలోని ముద్రకోల సత్యంకు చెందిన కిరాణా షాప్ పైన గోదాములోని షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కిరాణా వస్తువులను దొంగతనం చేసిన సంఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసిద ర్యాప్తులో భాగంగా, శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆ సమయంలో, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా, తన పేరు కోడెనోళ్ల రాజు, తండ్రి పేరు లక్ష్మయ్య, నివాసం భిక్కనూర్ గ్రామం అని చెప్పాడన్నారు. అతను చేసిన పనిని ఒప్పుకున్నాడు 11వ తేదీ రాత్రి 11:30 గంటలకు ఎల్లారెడ్డి బస్టాండ్ పక్కన ఉన్న సత్యం కిరాణా షాప్ పైన గల గోదాములోకి రాయితో తాళాలు పగలగొట్టి ప్రవేశించి కిరాణా వస్తువులను దొంగలించినట్లు నిందితుడు రాజు ఒప్పుకున్నట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన వస్తువులు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించబడినట్లు ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ తెలిపారు.



# రాజీకాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం

*** లోక్ అదాలత్ లో 322 కేసులు పరిష్కారం**

ఎల్లారెడ్డి జూన్– 14(ప్రజా జ్యోతి) రాజీకాదగ్గ కేసులకు లోక్ అదాలత చక్కటి పరిష్కారం చూపుతుందని ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయ మూర్తి సుష్మ తెలిపారు. ఎల్లారెడ్డి సివిల్ కోర్టులో శనివారం న్యాయమూర్తి సుష్మ అధ్యక్షతన లోక్ అదాలత్ నిర్వహించారు.ఇందులో 1సివిల్ తగాదాల కేసులు, క్రిమినల్ సంబందించిన 28 కేసులు, నేరం కేసులు, 7 అబ్కారి సంబందించిన కేసులు, చెక్ బౌన్స్ 1, పీటీ కేసులు 258, బ్యాంకు తగాదాలు 16, సైబర్ నేరాలు 8 కలిసి మొత్తం 322 కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యాయి. అనంతరం న్యాయమూర్తి సుష్మ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిస్కార వేదికని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ రవీందర్ నాయక్, ఎస్సైలు మహేష్, మల్లారెడ్డి, వెంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.






# మద్యం సేవించి వాహనాలను నడగరాదు

*** ఎస్ఐ శివకుమార్**

నిజాంసాగర్ జూన్ 14 ప్రజా జ్యోతినిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి జాతీయ రహదారి 161లో శనివారం ఎస్ఐ శివ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేశారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ వాహన దారులకు సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకొని వాహనాలను నడపాలని సూచించారు. అనంతరం వాహనాలపై ఉన్న చలాన్లను, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ఎస్ఐ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలను నడిపితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన పేర్కొన్నారు.



# తాగునీటి సమస్య.. బిందెలతో రోడ్డు ఎక్కిన కాలనీవాసులు

నిజాంసాగర్ జూన్ 14 ప్రజా జ్యోతితాగునీటి సమస్యను పరిష్కరించాలని మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బుడగ జంగం కాలనీ వాసులు రోడ్డు పై బిందెలతో బైఠాయించారు. ఈ సంఘటన మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో శనివారం జరిగింది. కొన్ని రోజులుగా మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీలో తాగు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధికారుల సమస్యను విన్నపించిన పట్టించుకోవడం లేదన్నారు. దీంతో శనివారం బోధన్ - హైదరాబాద్ రహదారిపై బిందెలతో నిరసన చేశారు. నిరసన కారణంగా వాహనాలు ఎక్కడివక్కడ నిలిచిపోయి టాపిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ శివకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కాలనీవాసులకు నచ్చచెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన సాయి సహస్ర

నిజాంసాగర్ జూన్ 14 ప్రజా జ్యోతికామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీలత నాగరాజు దంపతుల కుమార్తే కుమ్మరి సాయి సహస్ర గురువారం వరల్డ్ గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ సొంతం చేసుకుంది . కుటుంబీకులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వేదికలో డిసెంబర్ 24-2023 భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో జనూత శబ్దం అంశంపై ఒకేసారి 3782 మంది కళాకారులకు లయబద్ధకంగా కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించి ఏడు నిమిషాల పాటు లాయబద్ధకంగా కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్ లో చోటు దక్కించుకుంది. 2020 ఫిబ్రవరి 2న చెన్నైలోని త్యాగరాయ చారిట్రబుల్ ఆధ్వర్యంలో 1183 మంది కళాకారులతో నీర్వహించిన ప్రదర్శన రికార్డును వీరు ఆరోజు బద్దలు కొట్టారు. దీంతో ఆనాడు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షకుడు రుషనాద్ రికార్డును ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని అవ్వాయి బాంక్వెట్స్ హాలులో కళాకారులకు గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి మాస్టర్ కారుణ్య కత్యాయన్ గీత, గరేత్ వ్వైఎస్ ఓవెన్ బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్, ఆరెకపూడి గాంధీ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, కోల ప్రసాద్ దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, హైపర్ ఆది జబర్దస్త్ యాక్టర్ తదితరులు పాల్గొన్నారు. మండల అమ్మాయి గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ సాధించడంలో తన వంతు పాత్రను పోషించినందున మండల వాసులు అభినందనలు తెలియజేశారు.




# బదిలీలు పారదర్శకం

**-బాధ్యతాయుత విధులకు పునాది**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14.-- 79 మంది హోంగార్డులు --- 63 మంది సివిల్ మరియు 07 మంది ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్--- 20 మంది సివిల్ హెడ్ కానిస్టేబుల్స్--- 23 మంది అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ల, (ఏఎస్సెలు) లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పియం. రాజేష్ చంద్ర ఐపిఎస్.గత 4-5 రోజులుగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్ వాడ సబ్ డివిజినల్ పరిధిలోని హోంగార్డు నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు బదిలీల ప్రక్రియను వ్యక్తిగతంగా అధికారులతో కౌన్సిలింగ్ ద్వారా, విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్ ప్రిఫరెన్స్, సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సేవా రికార్డుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో ముగించినట్టు తెలిపారు.పారదర్శక బదిలీలతో పాటు ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి. ప్రజల మధ్య ఎల్లప్పుడూ విజిబుల్ పోలీస్ గా ఉండేలా శ్రమించాలి. నిబంధనలు పాటించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవు. కొత్త స్థానాల్లో ప్రతి ఒక్కరు నూతన ఉత్సాహంతో, న్యాయసమ్మతంగా, ప్రజల పట్ల బాధ్యతతో విధుల్లో నిమగ్నం కావాలి" అని జిల్లా ఎస్పీ అన్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులు



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర జారీ చేశారు.

# లారీ, ద్విచక్ర వాహనం ఢీ -ఇద్దరికీ తీవ్ర గాయాలు

నాగిరెడ్డిపేట్,జూన్14(ప్రజాజ్యోతి);లారీ,ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు తీవ్ర గాయాలపాలైన సంఘటన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండలం శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన ఒడ్డె చిన్న గాలయ్య తన భార్య సిద్దవ్వతో కలిసి ద్విచక్ర వాహనంపై గ్రామం నుంచి గోపాల్ పేట్ వస్తుండగా మెదక్ నుంచి ఏల్లారెడ్డి వైపు వెళ్తున్న గుడ్స్ లారీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా జాతీయ రహదారి 765-డీపై ద్విచక్ర వాహనానికి ఢీకోనగా ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయలయ్యాయని వారిని వెంటనే 108 అంబులెన్సు సహాయంతో మెదక్ తరలించారన్నారని,విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.



